

అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయాలి - 8లో▸

వివిధ అంశాల్లో తమకు అన్యాయం జరిగితే గిరిజనులు జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు.



పలు రైళ్ల రద్దు, దారి మళ్లింపు

పెద్దపల్లి జిల్లాలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు ఘటనతో కాజీపేట మీదుగా ఢిల్లీ-సికింద్రాబాద్ మధ్య ప్రయాణించే పలు రైళ్లు రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. - 8లో▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం $30^0/21^0$

జిల్లాలో ఉదయం ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. మధ్యాహ్నం ఎండ మామూలుగా ఉండి, రాత్రి చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

న్యూస్‌రీల్

'చేనేత చేయూత' సొమ్ము చెల్లించాలి



జనగామ: రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు అందించే చేనేతకు చేయూత పథకంలో నేత కార్మికులకు వందశాతం సొమ్ము ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్ బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ను కలిసి వినతి చేశారు. చేనేతకు చేయూత పథకం ద్వారా ప్రభుత్వం భార్యాభర్తలు త్రిఫ్టఫండ్ కింద రూ.1800 పొదుపు చేసుకుంటే, ప్రభుత్వం అంతే మొత్తంలో కలిపి బ్యాంకులో జమ చేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి నిధులు మంజూరీ చేసినప్పటికీ, జనగామ పంజాబ్ నేషనల్ బ్యాంకులో నేత కార్మికులకు డబ్బులు తగ్గించి ఇస్తున్నారన్నారు. నేత కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు స్పష్టం చేశారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి

జనగామ రూరల్: జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి డి. ఫ్లోరెన్స్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. దివ్యాంగుల సంక్షేమ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు దివ్యాంగుల టోల్ ఫ్రీ నంబర్ 155326లో సంప్రదించాలని కోరారు.


దరఖాస్తుల స్వీకరణ

జనగామ రూరల్: విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్వీ వేణుగోపాల చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ ఫిర్యాదులు నేడు (గురువారం) ఉదయం గం.10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

జనగామ రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అధికారి వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రో బాల్ పోటీలు ఉంటాయన్నారు. వాలీబాల్ పోటీల్లో పాల్గొనే వారు 14 సంవత్సరాల పైబడి గ్రామీణ ప్రాంత వాసులు, టీం మెంబర్స్ అందరూ ఒకే గ్రామానికి చెందిన వారై ఉండాలన్నారు. త్రోబాల్ పోటీల్లో పాల్గొనే వారు 13 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు ముగ్గురు, మిగతా వారు 21 సంవత్సరాల పైబడిన వారు అర్హులన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి నగదు బహుమతులు అందించనున్నట్లు వారు తెలిపారు. పూర్తి వివరాలకు 8247587655, 9177455979 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి



సర్మెట: విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు వక్రబుద్ధితో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, సదరు ఉపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. స్థానిక మోడల్ స్కూల్‌లో రసాయన శాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు కొంత కాలంగా విద్యార్థినుల శరీర అవయవాలను వర్ణిస్తూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని బుధవారం విద్యార్థినుల తల్లిదండ్రులు మోడల్ స్కూల్‌కు చేరుకుని ప్రిన్సిపాల్ పుష్పకుమారికి ఫిర్యాదు చేశారు. గతంలో సదరు ఉపాధ్యాయుడి వికృత చేష్టలపై ప్రిన్సిపాల్ మందలించినా అతడిలో మార్పు రాలేదని, మళ్లీ అలాగే ప్రవర్తిస్తున్నాడని వాపోయారు. తక్షణమే సస్పెండ్ చేయాలని ఆందోళనకు దిగడంతో విషయం తెలుసుకున్న ఎంఈఓ ఐలయ్య, ఎస్సై నైనాల నగేష్‌లు పాఠశాలకు చేరుకుని విచారించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పిల్లలు.. ఘనతలు

విభిన్న రంగాల్లో మన్ననలు పొందుతున్న బాలలు

వయసులో చిన్నవాళ్లు. ప్రతిభలో ఘనులు. వేదిక ఏదైనా అందరి చేత చప్పట్లు కొట్టించుకుంటారు. నచ్చిన రంగంలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.. ఉమ్మడి వరంగల్‌కు చెందిన చిచ్చరపిడుగులు. ఒకరేమో సంప్రదాయ నృత్యం ప్రదర్శించి చూపు తిప్పనివ్వకుండా చేస్తే.. మరొకరేమో పద్యాల్ని రాగం తీస్తూ పలుకుతున్నారు. ప్రపంచంలోని వెహికిల్స్‌ను చూసి పేర్లు చెప్పే బుడత ఒకరైతే.. ప్రాణాలకు తెగించి కాపాడిన బాలురు మరికొందరు. ఇంకో బాలుడైతే స్కూలుకు తొందరగా వెళ్లేందుకు సొంతంగా ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేసుకున్నాడు. నేడు (గురువారం) జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా ఔరా! అనిపించుకుంటున్న చిన్నారులపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

- నృత్యం, పద్య పఠనం, సాహసం, నూతన ఆవిష్కరణలు వారి సొంతం
- తమకంటూ ప్రత్యేక గుర్తింపు

నేడు బాలల దినోత్సవం

సూపర్ మెమొరీ



వాహనాల బొమ్మలు



రొండ్ల హర్షద్ రాంరెడ్డి

జనగామ: జనగామ పట్టణానికి చెందిన ఐదేళ్ల బుడతడు ప్రపంచంలోని కార్ల బొమ్మలు చూపిస్తే ఠక్కున వాటి పేర్లు చెప్పేస్తూ అందరినీ ఆకర్షిస్తున్నాడు. జనగామ పట్టణం గీతానగర్‌కు చెందిన పృథ్వీసాగర్‌రెడ్డి–సింధుజ దంపతుల కుమారుడు రొండ్ల హర్షద్ రాంరెడ్డి. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. ఇతడికి మూడేళ్ల ఉన్నప్పటి నుంచే ఆసక్తిని గమనించి తల్లిదండ్రులు 80 రకాల కార్లు, ద్విచక్రవాహనాల బొమ్మలు కొనిచ్చారు. తరచూ కార్లు, బైక్‌ల బొమ్మలు చూపిస్తుండడంతో అతడు ప్రపంచంలోని అన్ని కార్లను, ద్విచక్రవాహనాల పేర్లు చెబుతున్నాడు.

గుడ్ ఐడియా

మహబూబాబాద్ అర్బన్: నిత్యం రెండు కిలోమీటర్ల దూరంలోని బడికి వెళ్లాలి. నిర్ణీత సమయంలో సైకిల్‌పై వెళ్లలేకపోవడం, కాళ్లనొప్పులు రావడంతో ఆ విద్యార్థి మెదడుకు పనిచెప్పాడు. సొంతంగా ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేసి హాయిగా దానిపై బడికి వెళ్తున్నాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం జగన్ కాలనీకి చెందిన ఆదర్శ్ 9వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల తన నివాసానికి రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీంతో తల్లిదండ్రులు సైకిల్ కొనిచ్చారు. రోజూ నాలుగు కిలోమీటర్లు సైకిల్ తొక్కడం, సమయానికి పాఠశాలకు చేరుకోకపోవడం, కాళ్లు నొప్పి పెడుతుండడంతోపాటు తొందరగా వెళ్లేందుకు ఏమి చేయాలన్న ఆలోచన చేశాడు. ఎలక్ట్రిక్ సైకిల్ అయితే ఎటువంటి ఇబ్బంది ఉండదని భావించి ఎలక్ట్రిక్ కిట్‌ను రూ. 20 వేలతో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశాడు. తన సైకిల్‌కు అమర్చాడు. ఆ రోజునుంచి హాయిగా పాఠశాలకు వెళ్తున్నాడు. గంట చార్జింగ్ పెడితే 40 కి.మీ స్పీడ్‌తో 35 కిలో మీటర్లు పోవచ్చని, రానున్న రోజుల్లో తక్కువ ఖర్చుతో అవకాశం ఉంటే ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేస్తానని ఆదర్శ్ 'సాక్షి'తో తెలిపాడు.



ఎలక్ట్రిక్ సైకిల్‌తో ఆదర్శ్

నాన్‌స్టాప్ నర్తన



రిహాన్ని

జనగామ: ఐదేళ్ల వయస్సులోనే వండర్ బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకుని వహ్వా అనిపిస్తోంది జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి నరసింహమూర్తి, శ్వేతా లక్ష్మి దంపతుల కుమార్తె కేఎల్ఆర్ రిహాన్ని. పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న చిన్నారి, స్థానిక మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం గురువు పులిగిల్ల సుఖేశ్ మాస్టర్ వద్ద రెండున్నరేళ్ల వయస్సు నుంచే నృత్యంలో తర్ఫీదు తీసుకుంటోంది. జనగామలో హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 7న ఏకచత్వారింశత్ నిమిష నృత్య పద్య పఠన ప్రదర్శన నిర్వహించారు. ఆ సమయంలో చిన్నారి వయస్సు ఐదేళ్లు. ఇందులో రిహాన్ని 41 నిమిషాల పాటు నాన్ స్టాప్‌గా నృత్య ప్రదర్శన చేస్తూనే.. కంటిన్యూగా 42 వేమన పద్యాలు చెప్పి అందరినీ అబ్బురపర్చి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ గర్ల్ పేరుతో సినీహీరో సుమన్ చేతుల మీదుగా రుద్రమదేవి అవార్డు అందించారు. హైదరాబాద్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన కళాకారుల సమ్మేళనంలో రిహాన్ని ప్రదర్శనకు ప్రతిఒక్కరూ మంత్రముగ్ధులయ్యారు. బుద్ధగయలో జరిగిన అంతర్జాతీయ ఆధ్యాత్మిక సదస్సులో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ప్రేమ్‌కుమార్ చార్లెస్ థామ్సన్ చిన్నారి నృత్యం చూసి అభినందించారు.



వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ అందుకుంటున్న చిన్నారి (ఫైల్)

సాహసమే శ్వాసగా..



సిద్ధు, రంజిత్

కేసముద్రం: వ్యవసాయ బావిలో కారు పడిన ప్రమాదంలో ఇద్దరు బాలురు సాహసం చేశారు. ముగ్గురి ప్రాణాలను కాపాడారు. 2022లో జరిగిన ఈ ఘటన అప్పట్లో సంచలనం సృష్టించి ఆ సాహస బాలురను అభినందనలతో ముంచెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లికి చెందిన బానోతు భద్రునాయక్, హచ్చాలి దంపతులు, కుమార్తె సుమలత, మనవడు దీక్షిత్‌తో కలిసి 2022 అక్టోబర్ 28న తన బావమరిది బిక్కుతో కలిసి కారులో అన్నారం షరీఫ్‌కు వెళ్లారు. తిరిగి వచ్చే క్రమంలో కేసముద్రం మీదుగా మహబూబాబాద్ వైపునకు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు కేసముద్రంస్టేషన్ బైపాస్ రోడ్డులో ఉన్న వ్యవసాయబావిలో పడింది. అదే సమయంలో మూత్రవిసర్జన కోసం పాఠశాల నుంచి బయటకు వచ్చిన సిద్ధు, రంజిత్ తమ ప్రాణాలకు తెగించి బావిలో దూకారు. కారు అద్దాలు పగులగొట్టి సుమలత, ఆమె కుమారుడు దీక్షిత్, డ్రైవర్ బిక్కును కాపాడారు. అప్పటికే కారు మునిగిపోవడంతో మిగిలిన నలుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. ఎంతో సాహసం చేసి ముగ్గురి ప్రాణాలు కాపాడిన సిద్ధు, రంజిత్‌లను అప్పటి కలెక్టర్‌తోపాటు గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు.

సిర్రగోనె ఆడిన.. ఈతకు వెళ్లిన



9వ తరగతిలో స్నేహితులతో డీసీపీ, ఎడమ నుంచి మొదటి వ్యక్తి

జనగామ: చిన్ననాటి జ్ఞాపకాల అనుభూతి మరువలేనిది. ఇప్పుడున్న టెక్నాలజీ అప్పుడు లేదు. ఇంట్లో ఉంటే అమ్మ, నాన్న, కుటుంబ సభ్యులు. బయటకు వెళ్తే స్నేహితులు. వారితో కలిసి ఆటలు ఆడుకునే వాళ్లం. స్కూల్‌కు సెలవొస్తే సిర్రగోనె, లింగోచ్ ఆడిన తర్వాత ఈత కొట్టేందుకు బావి వద్దకు వెళ్లేవాడిని. స్కూల్‌లో పోటీలు పెడితే ఆ రోజంతా పండగలా అనిపించేది. సాయంత్రం 6 గంటల వరకు టీవీ చూడనిచ్చేవారు కాదు. నవోదయ గురుకులానికి వెళ్లిన తర్వాత వారానికి రెండు సార్లు తెలుగు సినిమాలు చూపించేవారు. ఇప్పటి పిల్లలు క్రమశిక్షణతో కూడిన ఎంజాయ్ చేస్తూనే.. భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి.

- రాజమహేంద్ర నాయక్, డీసీపీ

ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేశా..



ఆంధ్రలోని ఒంగోలులోనే పాఠశాల చదువులు పూర్తి చేసుకున్నా. ఉమ్మడి కుటుంబం కావడంతో ఎక్కువగా ఇంట్లో గడిపేటోళ్లం. ఇంటి పక్కనే స్కూల్ కావడంతో ఒకరోజు కూడా సమయం తప్పలేదు. సాయంత్రం ఇంటికి రాగానే గంటసేపు ట్యూషన్‌కు వెళ్లి వచ్చిన తర్వాత, బుక్స్ పక్కన పడేసి, రాత్రి వరకు ఫ్రెండ్స్‌తో క్రికెట్, అనేక రకాల ఆటలతో ఎంజాయ్ చేశా. రోజులో టీవీ గంట సేపు కూడా చూసేటోళ్లం కాదు. బాలల దినోత్సవం రోజు బడిలో పోటీలు నిర్వహించి, బహుమతులు వస్తే ఆ రోజంతా సంతోషమే. నేటితరం యువత, పిల్లలు కష్టపడి చదువుకుని, తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలి.

- షేక్ రిజ్వాన్ బాషా, కలెక్టర్

సర్వే వేగవంతం చేయండి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా

బచ్చన్నపేట/జనగామ రూరల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు వేగవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రంలో సమగ్ర కులగణన ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యురేటర్లు సర్వే చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రతి ఎన్యురేటర్ ప్రతీ రోజు తప్పకుండా 10 కుటుంబాలను సర్వే చేసి వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.



బచ్చన్నపేటలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

ఓబుల్ కేశ్వాపూర్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌ని పర్యవేక్షించారు. పత్తి కొనుగోళ్లను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, డీఎంఓ నరేందర్, తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఏఓ విద్యాకర్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ కాశ బాలస్వామి, కార్యదర్శి నర్సింహాచారి పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ రూరల్: ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో చీఫ్ సూపరింటెండెంట్, బయోమెట్రిక్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుందన్నారు. అలాగే 18న ఉదయం 10 నుంచి 12.30గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో 5,446 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ మన్సూరీ, తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్

ప్రతీకేంద్రంలో సీసీ కెమెరా ఉండాలి..

ప్రతీ పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలని టీజీపీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలో కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సెంటర్ల వద్ద పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, అభ్యర్థులకు కుర్చీలు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీసీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- డీఐఈఓ జితేందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఓజేటీ (ఆన్ ద జాబ్ ట్రెనింగ్)ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జితేందర్‌రెడ్డి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఒకేషనల్ విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి, ఎంపీడీఓ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఓజేటీ శిక్షణను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఉదయం స్టడీ అవర్స్‌కు రావాలన్నారు. ఒకేషనల్ విద్యార్థులు ఆయా విభాగాల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణలో పాటించాల్సిన జాగ్రత్తలు, నేర్చుకోవాల్సిన అంశాలపై సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.కమలాకర్, అధ్యాపకులు సాంబమూర్తి, సౌభాగ్యలక్ష్మి, సౌందర్య, ప్రేమ్‌కుమార్, థామస్, స్రవంతి, గౌతమి, రమేష్, కరుణాకర్, నిఖత్ బేగం తదితరులు పాల్గొన్నారు.




శిక్షణను పరిశీలిస్తున్న డీఐఈఓ జితేందర్‌రెడ్డి

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

- నేటినుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జనగామ: తరతరాల విజ్ఞాన సంపదను అందించే గ్రంథాలయాలు సమాచారం, విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లుతున్నాయి. నేటినుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని సాక్షి ప్రత్యేక కథనం. జనగామ జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జనగామ ప్రధాన శాఖతో పాటు 12 మండలాల పరిధిలోని 10 శాఖల లైబ్రరీల్లో వారోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా గ్రంథాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం వారోత్సవాలను ప్రారంభిస్తారు.



జిల్లా గ్రంథాలయంలోని పుస్తకాలు

రోజువారీ కార్యక్రమాలు ఇలా..

14వ తేదీన వీవర్స్ కాలనీలోని జిల్లా గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభించనుండగా, 15న పుస్తక ప్రదర్శన, పాఠకుల సభ్యత్వ నమోదు, 16న ఇంటర్నెట్ బుక్స్‌పై వ్యాసరచన పోటీలు, 17వ (ఆదివారం) జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నారు. 18వ తేదీన పర్యావరణం-పచ్చదనంపై చిత్రలేఖనం పోటీలు, 19న మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు, బాలికలకు రంగోలి పోటీలు, 20వ తేదీ ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేస్తారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలకు ప్రతీ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని గ్రంథాలయ కార్యదర్శి ఎం.సుధీర్ వెల్లడించారు. వారోత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి

పాలకుర్తి టౌన్: టూరిజం ప్యాకేజీలో పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రోహిత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో టూరిజం ప్యాకేజీలో నిర్మించిన కల్యాణ మండపాన్ని వినియోగంలోకి తీసుకురాలన్నారు. పాల్కురికి సోమనాథుడి స్మృతి వనం వద్ద పరిశుభ్రతను పాటించాలని, సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులు పర్యాటక కేంద్రాలను సందర్శించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, డీటీ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్, ఆలయ అర్చకులు డీవీఆర్‌శర్మ, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు

పాలకుర్తి టౌన్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు, 30 ఏళ్లు దాటిన ప్రతిఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు సిద్ధార్థరెడ్డి, స్ఫూర్తి, స్పందన, రమణమ్మ, సూపర్‌వైజర్లు ఇంద్రాణి, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు

లింగాలఘణపురం: సబ్‌సెంటర్లలో సేవలు మరింత మెరుగుపరచాలని డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కుందారం సబ్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణుల నమోదు, పరీక్షలు, ఎన్‌సీడీ సేవలు మెరుగు పరచాలని, వాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని ఎంఎల్‌హెచ్‌పీ, ఎంపీహెచ్‌డీలకు సూచించారు. పల్లె డాక్టర్ సంధ్యారాణి, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశలు నాగమణి ఉన్నారు.

దేవస్థాన కమిటీ లేకుండానే బ్రహ్మోత్సవాలు

- ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

లింగాలఘణపురం: జిల్లాలోనే ఎంతో ప్రాశస్త్యం కలిగిన జీడికల్ వీరాచల రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. జాతర ప్రారంభోత్సవానికి దేవస్థాన కమిటీని ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన నాయకులకు నిరాశ ఎదురైంది. బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం నివాసంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కనీసం గతంలో ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఏలె మూర్తితో పాటు మరో 13 మంది డైరెక్టర్లను నియమించి ఉత్సవాలను నిర్వహించారు. అదే కమిటీ పూర్తిస్థాయిలో బ్రహ్మోత్సవాలకు కూడా ఏర్పాటు అవుతుందనే ఆశతో నాయకులు ఎదురుచూశారు. కానీ వారి ఆశలు అడియాశలుగా మిగిలాయి. ఎమ్మెల్యే నివాసంలో ఈఓ వంశీ, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, నరేశ్, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్, సంపత్, గంగాధర్, తదితరులు బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ విషయంపై ఈఓ వంశీని వివరణ కోరగా ఒకటి రెండు రోజుల్లో పూర్తి స్థాయి కమిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు.



బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి, ఈఓ వంశీ తదితరులు

సాగుకు రైతులకు అనుమతి ఇవ్వాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హన్మకొండ అర్బన్ : దేవునూరు, నారాయణగిరి, ముప్పారం, ఎర్రబెల్లి గ్రామాల్లో రిజర్వ్ ఫారెస్ట్ కాని పట్టా భూములు ఉన్న రైతులు సాగు చేసుకునేందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తమ పట్టా భూములను ఫారెస్ట్ అధికారులు అటవీ భూములుగా పరిగణిస్తూ పంట పొలాల్లోకి అనుమతించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని ఇటీవల ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఆయన బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లా ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పట్టాదార్ భూములను ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ కింద ఉన్నాయని సాగును అడ్డుకోవడంతో పాటు రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

596.1 కేజీల ఎండు గంజాయి ధ్వంసం


ధ్వంసం చేస్తున్న ఎండు గంజాయి

కాజీపేట అర్బన్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ అర్బన్ (హనుమకొండ), జనగామ, వరంగల్ రూరల్ జిల్లాల పరిధిలో పాత కేసుల్లో నిల్వ ఉంచిన 596.1 కేజీల ఎండు గంజాయిని బుధవారం ధ్వంసం చేసినట్లు హనుమకొండ ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని తెలిపారు. మూడు జిల్లాలోని తొమ్మిది ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పాత కేసుల్లో నిల్వ ఉంచిన 596.1 కేజీల ఎండు గంజాయిని కాజీపేట మండలం అమ్మవారిపేటలోని కాకతీయ మెడికల్ క్లీన్ సర్వీసెస్ ఆవరణలో ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు కె.చంద్రశేఖర్, అరుణకుమారి, అనిత, తొమ్మిది ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

18 కిలోల గంజాయి పట్టివేత

నర్మెట: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 18కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నగేశ్ తెలిపారు. ఒడిశాకు చెందిన తకున ప్రధాన్.. వసంత్ అనే వ్యక్తి నుంచి 18 కిలోల గంజాయి కొనుగోలు చేసి గుజరాత్‌కు తరలించేందుకు సోమవారం ఈస్ట్‌కోస్ట్ రైలులో బయలు దేరాడు. రైల్వే పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా బయపడి జనగామ స్టేషన్‌లో దిగి తప్పించుకునే ప్రయత్నంలో బుధవారం నర్మెట చేరుకున్నాడు. తిరిగి వెళ్లే ప్రయత్నంలో మండల కేంద్రంలో పోలీసులు పట్టుకుని తనిఖీ చేయగా 18.7 కిలోల గంజాయి లభ్యమైంది. దీంతో తకున ప్రధాన్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్సై నగేశ్ తెలిపారు.

ఒకే క్రీడ.. రెండు సంఘాలు

క్రీడా సంఘాలకు పట్టని జీఓ 04
- క్రీడాకారుల భవిష్యత్‌తో ఆటలు
- ఏ సంఘం సర్టిఫికెట్ చెల్లుబాటు?
- పట్టించుకోని క్రీడా ప్రాధికార సంస్థ



వరంగల్ స్పోర్ట్స్: పతకాలే లక్ష్యంగా మైదానాల్లో కుస్తీ పడుతున్న క్రీడాకారులకు కొన్ని క్రీడా సంఘాల తీరు పెనుసవాల్‌గా మారుతోంది. సాధారణంగా ఒక క్రీడకు ఒకే సంఘం ఉంటుంది. కానీ రాష్ట్రంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. ఒక క్రీడకు రెండేసి సంఘాలు కొనసాగుతున్నాయి. ఫలితంగా క్రీడాకారుల భవిష్యత్‌పై అయోమయం నెలకొంటోంది. ప్రభుత్వం జారీ చేసిన జీఓ 04ను అత్యధిక క్రీడా సంఘాలు తమకేమీ వర్తించవు అన్నట్లు సంపాదన వేటలో పడగా, మరికొన్ని క్రీడలకు ఒక్కో క్రీడ (తైక్వాండో, హ్యాండ్‌బాల్, రెజ్లింగ్, ఉషూ, బేస్ బాల్, టెన్నిస్ తదితర క్రీడలు)కు రెండేసి సంఘాలు చెలామణి అవుతున్నాయి. దీంతో ఏది అసలు, ఏదీ నకిలీ సంఘమేదో అర్థం కానీ దుస్థితి నెలకొంది. జీఓ 04ను పకడ్బందీగా అమలు చేసి నకిలీ క్రీడా సంఘాలకు క్లాం వేయాల్సిన క్రీడా ప్రాధికార సంస్థ నిర్లక్ష్యం క్రీడాకారుల భవితవ్యంపై తీరని ప్రభావం చూపెడుతోంది.

5 నుంచి 7 క్రీడా సంఘాలు మాత్రమే నివేదిక అందజేత

2016–17 సంవత్సరంలో అప్పటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ(శాట్) వైస్ చైర్మన్, ఎండీ దినకర్ బాబు జీఓ 04 నిబంధనల ప్రకారం కొనసాగుతున్న క్రీడా సంఘాల వివరాలు పంపాలని అన్ని జిల్లాల డీవైఎస్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 5 నుంచి 7 క్రీడా సంఘాలు మాత్రమే డీఎస్‌ఏ(డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ)కు నివేదిక అందించినట్లు తెలుస్తోంది.

తప్పనిసరిగా బైలాను అనుసరించాలి..

జీఓ 04 ప్రకారం క్రీడా సంఘాలు తప్పనిసరిగా బైలాను అనుసరించడంతో పాటు బ్యాంకు ఖాతా, లావాదేవీల పారదర్శకత, రిజిస్ట్రేషన్‌ను కలిగి ఉండాలి. అంతేకాదు ఏటా జిల్లా, రాష్ట్ర పోటీలను నిర్వహించి జాతీయ స్థాయికి పంపే జట్టు క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించాలి. ఈ నిబంధనలు ఎన్ని క్రీడా సంఘాలు పాటిస్తున్నాయో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని సీనియర్ క్రీడాకారులు చెబుతున్నారు. జీఓ 04ను పాటించినప్పుడే ఆయా క్రీడా సంఘాలు నిర్వహించే పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల సర్టిఫికెట్లకు విలువ ఉంటుంది. ఆ క్రీడాకారులు భవిష్యత్‌లో విద్య, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకునే వెసులుబాటు ఉంటుంది. లేనిపక్షంలో జాతీయ స్థాయిలో రాణించినప్పటికీ ఫలితం ఉండదని పలువురు సీనియర్ క్రీడాకారులు చెబుతున్నారు.

ఉన్నతస్థాయిలో చర్చించాల్సిన అంశం..

జీఓ 04 అమలు, ఒకటే క్రీడ.. రెండు సంఘాలు అనే వివాదం జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు అత్యధిక శాతం క్రీడా సంఘాలలో నెలకొని ఉంది. ఇవి నా పరిధిలో తీసుకునే నిర్ణయాలు కాదు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో చర్చించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

-రవీందర్, డిప్యూటీ డైరెక్టర్, శాట్

క్రీడాప్రాధికార సంస్థ నిర్లక్ష్యం..

క్రీడాకారులకు వెన్నుదన్నుగా ఉండాల్సిన క్రీడాప్రాధికార సంస్థ నిర్లక్ష్యం.. ఒలింపిక్స్ సంఘం తీరుతెన్నులు కలగలిపి క్రీడాకారుల భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపెడుతోంది. క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ క్రీడాకారులు , ఒలింపిక్స్ సంఘం పెద్దలతో సమావేశం నిర్వహించి ఒకటే క్రీడ.. ఒకటే అసోసియేషన్‌గా చక్కపెట్టాల్సిన బాధ్యత స్పోర్ట్స్ అథారిటీ తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

త్వరలో క్రీడా సంఘాలతో సమావేశం..



జిల్లా ఒలింపిక్స్ సంఘం ఎన్నికైన రెండేళ్లలో నాలుగు సార్లు క్రీడా సంఘాలతో సమావేశం నిర్వహించాం. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, క్రీడాకారుల సంక్షేమం, అభ్యున్నతిపై చర్చించాం. త్వరలో మరోసారి క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తాం. అన్ని క్రీడా సంఘాలను ఒకేతాటిపైకి తీసుకొచ్చేందుకు మా కార్యవర్గం కృషి చేస్తుంది.

-బి. కైలాష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ ఒలింపిక్స్ సంఘం

శాట్ మాకే అనుకూలంగా ఉంది..



హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దశాబ్దాలుగా కొనసాగుతుండగా, రెండేళ్ల క్రితం కొందరు హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయంపై జాతీయ స్థాయిలో చండీగఢ్ హైకోర్టును ఆశ్రయించాం. విచారణ తుది దశకు చేరుకుంది. వచ్చే ఏడాది జనవరి 22న తుది తీర్పు మాకే అనుకూలంగా వస్తుందనే నమ్మకం ఉంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కూడా మాకే అనుకూలంగా ఉంది.

శ్యామల పవన్ , కార్యదర్శి, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్

అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయాలి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్


మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

కేయూ క్యాంపస్ : వివిధ అంశాల్లో తమకు అన్యాయం జరిగితే గిరిజనులు జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్‌హాల్‌లో గిరిజన విద్యార్థుల, అసోసియేషన్స్, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ ఉద్యోగి తనకు పదోన్నతుల్లో అన్యాయం జరిగితే జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఢిల్లీకి రావాల్సిన అవసరం లేకుండానే తాను ఉన్న ప్రాంతం నుంచే ఆన్‌లైన్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ వెబ్‌సైట్‌కు సమస్యను ఫిర్యాదు రూపంలో పంపితే అక్కడ రిజిస్టర్ అవుతుందన్నారు. ఎవరిమీద ఫిర్యాదు చేశారో వారికి నోటీసులు అవసరమైతే వారెంట్లు జారీచేసి ఆ సమస్య పరిష్కారం అయ్యేలా కమిషన్ కృషి చేస్తుందన్నారు. కాకతీయ యూనివర్సిటీలోనూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇక్కడ కబ్జాలు కూడా జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. అనంతరం పలువురు గిరిజన ఉద్యోగులు తమ సమస్యలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి విన్నవించారు. తనకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించడం లేదని కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలల అసిస్టెంట్ ప్రొఫెసర్ చీనా తెలిపారు. 2008లో కేయూలో ఇంగ్లిష్ విభాగంలో నియామకంగా కాగా తనకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించడం లేదని అసిస్టెంట్ ప్రొఫెసర్ దీపాజ్యోతి ఆవేదన వ్యక్తంచేశారు. యూజీసీ ఫెలోషిప్ ఉన్నా తనకు పీహెచ్‌డీ అడ్మిషన్ కల్పించలేదని ఇందిర వాపోయారు. తమకు హాస్టల్‌వసతి కల్పించాలని కేయూ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినులు కోరారు. పీహెచ్‌డీ పరిశోధకులకు ఫెలోషిప్ వచ్చేలా చూడాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు విన్నవించారు. హుస్సేన్‌నాయక్ స్పందిస్తూ ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కల్యాణ్‌రెడ్డి, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతు, ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ రాజమణి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, తదితరులు పాల్గొన్నారు.

వీసీ, రిజిస్ట్రార్‌లతో సమావేశం

క్యాంపస్‌లోని కమిటీ హాల్‌లో బుధవారం సాయంత్రం వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్‌ఆచార్య పి.మల్లారెడ్డి, ఇతర వివిధ పాలనాధికారులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ సమావేశమయ్యారు. తన దృష్టికి వచ్చిన గిరిజన విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించినట్లు సమాచారం. సమావేశంలో యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.సురేశ్ లాల్, సీడీసీ డీన్ వి.రాంచంద్రం, డీన్‌లు హనుమంతు, ప్రొఫెసర్ మనోహర్, హాస్టళ్ల డైరెక్టర్ సీహెచ్.రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులతో ముచ్చటించారు. యూనివర్సిటీ పరిధిలో నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు అందించాలన్నారు.

ప్రాణాలతో బయటపడ్డారు..

ఎదురెదురుగా రెండు లారీలు ఢీ..
- క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్లు
- తాట్య తండా స్టేజీ వద్ద ఘటన
- రెస్క్యూ ఆపరేషన్ చేసి ఇద్దరిని కాపాడిన పోలీసులు
- వరంగల్‌కు తరలింపు

కురవి: రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. బయటకు రాని పరిస్థితి. గాయాలతో రక్తం పారుతూ ప్రాణాపాయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.. ఆర్తనాదాలు చేస్తున్న క్షతగాత్రులకు 108 సిబ్బంది వైద్యసేవలందించగా పోలీసులు నాలుగు గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్ చేసి ఇద్దరు డ్రైవర్ల ప్రాణాలు కాపాడారు. దీంతో క్షతగాత్రులతోపాటు స్థానికులు చేతులెత్తి మొక్కారు. కురవి ఎస్సై గంద్రాతి సతీశ్ కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లా గోపాలపూర్‌కు చెందిన ఇంచర్ల రాజు లారీలో బొగ్గును లోడ్‌చేసుకుని భూపాలపల్లి నుంచి పాల్వంచకు బయలుదేరాడు. భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన ఎండీ. హైదర్ పాల్వంచ నుంచి లారీలో బూడిదను లోడ్ చేసుకుని భూపాలపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కొత్తూరు(జీ) శివారు తాట్య తండా స్టేజీ వద్ద భద్రాచలం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈఘటనలో రెండు లారీల్లోని క్యాబిన్‌లో డ్రైవర్లు రాజు, హైదర్ ఇరుక్కుపోయి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ప్రమాదంపై 108 సమాచారం రావడంతో హుటాహుటిన అంబులెన్స్ ఘటనా స్థలికి చేరుకుంది. క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్లకు ఈఎంటీ బంగారి, పైలట్ నెహ్రూ వైద్య సేవలందించారు. ఎస్సై గంద్రాతి సతీశ్‌కు సమాచారం అందించడంతో ఆయన సిబ్బందితో కలిసి హుటిహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. వెంటనే క్రేన్‌లు, జేసీబీలు, గ్యాస్ కట్టర్లు తెప్పించారు. వాటి సాయంతో నాలుగు గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్ చేసి క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్లను ప్రాణాలతో కిందికు దింపారు. అనంతరం క్షతగాత్రులను వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఇద్దరు డ్రైవర్లు ఒకే ప్రాంతానికి చెందిన ప్రాణస్నేహితులు. ప్రాణస్నేహితులను కాపాడిన పోలీసులు, 108 సిబ్బందికి రెండు కుటుంబాలకు చెందిన వాళ్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై ఇంచర్ల రాజు భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కురవి ఎస్సై గంద్రాతి సతీశ్ బుధవారం తెలిపారు.


డ్రైవర్లను కాపాడేందుకు లారీ క్యాబిన్లను కట్ చేస్తున్న కార్మికుడు

గూడ్స్ ఘటనతో పలు రైళ్ల రద్దు, దారి మళ్లింపు

- ప్రయాణికుల పడిగాపులు
- కాజీపేట జంక్షన్‌లో హెల్ప్‌లైన్ సెంటర్


కాజీపేట జంక్షన్‌లో ప్రయాణికుల పడిగాపులు

కాజీపేట రూరల్ : పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్-రామగుండం మధ్య మంగళవారం పట్టాలు తప్పిన గూడ్స్ రైలు ఘటనతో బుధవారం కాజీపేట జంక్షన్ మీదుగా ఢిల్లీ-సికింద్రాబాద్ మధ్య ప్రయాణించే పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు రైళ్లు రద్దు, దారి మళ్లించి నడిపించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

యశ్వంత్‌పూర్- ముజఫర్‌పూర్ (06229) ఎక్స్‌ప్రెస్, కాచిగూడ-నాగర్‌సోల్ (17661) ఎక్స్‌ప్రెస్, కాచిగూడ-కరీంనగర్ (07793) ఎక్స్‌ప్రెస్, కరీంనగర్-కాచిగూడ (07794) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-రామేశ్వరం (07695) ఎక్స్‌ప్రెస్, రామేశ్వరం-సికింద్రాబాద్ (07696) సికింద్రాబాద్-తిరుపతి (07041) ఎక్స్‌ప్రెస్, తిరుపతి-సికింద్రాబాద్ (07042) ఎక్స్‌ప్రెస్, ఆదిలాబాద్-నాందేడ్ (17409) ఎక్స్‌ప్రెస్, నాందేడ్-ఆదిలాబాద్ (07595) ఎక్స్‌ప్రెస్, సిర్‌పూర్‌కాగజ్‌నగర్-బీదర్ (17012) ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్-సిర్‌పూర్‌కాగజ్‌నగర్ (17011) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ (12757) ఎక్స్‌ప్రెస్, నాగ్‌పూర్-సికింద్రాబాద్ (20101) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-నాగ్‌పూర్ (12758) ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

రీషెడ్యూల్ వివరాలు

హైదరాబాద్-న్యూఢిల్లీ (12723) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-దానాపూర్ (12791) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-నిజాముద్దీన్ (12437) ఎక్స్‌ప్రెస్, తిరుపతి-నిజాముద్దీన్ (12707) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-రక్సోల్ (07007) ఎక్స్‌ప్రెస్, యశ్వంత్‌పూర్-ముజఫర్‌పూర్ (06229) ఎక్స్‌ప్రెస్‌లు రీషెడ్యూల్‌తో నడుస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ప్యాసింజర్ రైళ్లు రద్దు

గూడ్స్ ఘటనతో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్యాసింజర్ రైళ్లన్నీ రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

పలు రైళ్ల దారి మళ్లింపు

గోరఖ్‌పూర్-యశ్వంత్‌పూర్ (15023) ఎక్స్‌ప్రెస్, వికారాబాద్, గుంతకల్‌మీదుగా, దర్బాంగా-సికింద్రాబాద్ (17008) ఎక్స్‌ప్రెస్, నాగ్‌పూర్, ఆదిలాబాద్ మీదుగా, తిరుపతి-జమ్ముతావి (22705) ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ మీదుగా, బెంగళూర్-నిజాముద్దీన్ (22691) ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్, నిజామాబాద్ మీదుగా, దానాపూర్-సికింద్రాబాద్ (12792) ఎక్స్‌ప్రెస్, పర్లీ మీదుగా, నిజాముద్దీన్-సికింద్రాబాద్ (07032) ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్ మీదుగా, న్యూఢిల్లీ-హైదరాబాద్ (12724) ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్ మీదుగా, నిజాముద్దీన్-బెంగళూర్ (22692) ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్ మీదుగా, నిజాముద్దీన్-హైదరాబాద్ (12722) ఎక్స్‌ప్రెస్, నాగ్‌పూర్, పర్లీ మీదుగా దారి మళ్లించి నడిపిస్తున్నట్లు తెలిపారు. కాగా, రైళ్ల రద్దు, దారి మళ్లింపు, రీషెడ్యూల్‌తో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వరంగల్ మీదుగా వెళ్లే రద్దయిన రైళ్ల వివరాలు..

12577-భాగమతి ఎక్స్‌ప్రెస్, 12622-తమిళనాడు, 12616-గ్రాండ్‌ట్రంక్(జీటీ), 12655 నవజీవన్ సూపర్ ఫాస్ట్, 16318 హిమసాగర్, 17296 సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్, 20806 ఏపీ ఎక్స్‌ప్రెస్, 12626 కేరళ ఎక్స్‌ప్రెస్, 03259 ఎస్ఎంవీటీ బెంగళూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 22670 ఎర్నాకుళం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 22610 తిరున్వేలి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12670 గంగా కావేరి ఎక్స్‌ప్రెస్‌లు దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాగా, వరంగల్‌లో అధికారులు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.

హెల్ప్‌లైన్ సెంటర్

కాజీపేట జంక్షన్‌లో రైల్వే అధికారులు హెల్ప్‌లైన్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకలు, ఆలస్యం, మళ్లింపు, రద్దు వివరాలను తెలుసుకునేందుకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

నేడు దానాపూర్ రద్దు

సికింద్రాబాద్-దానాపూర్ (12791) ఎక్స్‌ప్రెస్ గురువారం రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా సిర్‌పూర్‌కాగజ్‌నగర్-సికింద్రాబాద్ భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ గురువారం పెద్దపల్లి-సికింద్రాబాద్ మధ్య నడుస్తుందని అధికారులు తెలిపారు.

యథావిధిగే నడిచే అవకాశం

పెద్దపల్లి గూడ్స్ ఘటనకు సంబంధించి లైన్‌ను క్లియర్ చేసి గురువారం నుంచి యథావిధిగా రైళ్లను నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి


మాట్లాడుతున్న డాక్టర్ రాజన్న

మామునూరు : యాసంగిలో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని మామునూరు కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న సూచించారు. ఈమేరకు బుధవారం ఖిలా వరంగల్ మండలం మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజు,సౌమ్య ఆధ్వర్యంలో యాసంగి వేరుశనగ, పొద్దు తిరుగుడు పంట సాగుపై హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కృష్ణోన్నతి యోజన పథకంలో భాగంగా వేరుశనగ, పొద్దు తిరుగుడు పంటలు సాగు చేసి సుస్థిరత సాధించాలని కోరారు. వేరుశనగకు పూత దశలో జిప్సం ఎకరానికి 200 కేజీలు చల్లాలన్నారు. లద్దె పురుగు, ఆకుముడత, కొల్లార్ రాట్ ఆశించే అవకాశం ఉన్న నేపథ్యంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతు సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- స్విమ్మింగ్‌పూల్ సందర్శన

సాక్షి ఎఫెక్ట్..

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి'లో ఈ నెల 9వతేదీన ప్రచురితమైన 'సమస్యల వలయంలో స్విమ్మింగ్ పూల్' అనే కథనానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్పందించారు. హనుమకొండ బాలసముద్రంలోని డీఎస్‌ఏ స్విమ్మింగ్‌పూల్‌ను బుధవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా పూల్‌ను కలియతిరిగి సీనియర్ స్విమ్మర్లను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంట ఉన్న హనుమకొండ డీవైఎస్‌ఓ గుగులోత్ అశోక్‌కుమార్‌ను సమస్యలకు గల కారణాలు, నిధుల వివరాలను అడిగారు. వెంటనే సమస్యలు పరిష్కరించి, మెరుగైన వసతుల కల్పనకు కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీవైఎస్‌ఓ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కాకతీయ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌సింగ్ ఠాకూర్, సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ కోచ్ రాయబారపు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న సీనియర్ స్విమ్మర్లు

సమాజ శ్రేయస్సు కోరిన కాళోజీ సోదరులు

- రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం


మాట్లాడుతున్న నాళేశ్వరం శంకరం

విద్యారణ్యపురి: కాళోజీ సోదరులు జీవించినంత కాలం రాజ్యం నిరంకుశ పోకడలను నిరసించి ప్రజల పక్షం వహించి సమాజ శ్రేయస్సును ఆకాంక్షించారని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం అన్నారు. బుధవారం రాత్రి హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అధ్యక్షతన జరిగిన కాళోజీ సోదరుల యాది సభ, స్మారక పురస్కారాల ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీడిత ప్రజల పక్షాన పని చేయడమే కాకుండా నిద్రాణమైన తెలంగాణ సమాజాన్ని తమ కవిత్వంతో మేలుకొలిపిన గొప్ప కవులు కాళోజీ సోదరులు అన్నారు. కాళోజీ ఫౌండేషన్ కార్యదర్శి వి.ఆర్.విద్యార్థి.. 30 సంవత్సరాలుగా కాళోజీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల నివేదిక సమర్పించారు. అనంతరం కాళోజీ ఫౌండేషన్ కోశాధికారి పందిళ్ల అశోక్ కుమార్ పురస్కార గ్రహీతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎన్‌వీఎన్ చారి సైటేషన్ చదువుతుండగా షాద్ రామేశ్వర్ రావు స్మారక పురస్కారాన్ని వహీద్ గుల్షన్‌కు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారక పురస్కారాన్ని దారు శిల్పి మర్రి గోపాల్ రెడ్డికి ప్రదానం చేశారు. కార్యక్రమానికి సంయోజకులుగా కాళోజీ ఫౌండేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్ వ్యవహరించగా సాహితీవేత్తలు, పరిశోధక విద్యార్థులు, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో గోదావరికి హారతి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి దేవస్థానం పరిధిలోని త్రివేణి సంగమ గోదావరికి కార్తీక మాసం పంచరత్నాల్లో భాగంగా రెండో రోజు హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవస్థానం నుంచి మంగళవాయిద్యాలు, మంగళహారతులతో తరలివెళ్లారు. గోదావరిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు త్రిపురారి కృష్ణమూర్తిశర్మ ఆధ్వర్యంలో ఉపప్రధాన అర్చకుడు పనకంటి ఫణీంద్రశర్మ, సుబ్రహ్మణ్యశర్మ, రాముశర్మతోపాటు బైకుంఠపాండాలు హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపరింటెండెంట్ శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.


గోదావరికి హారతి ఇస్తున్న అర్చకులు

మిస్సింగ్ కేసు నమోదైన మరుసటి రోజే..

- ఎప్పుడో బలవన్మరణం చెంది కనిపించిన యువకుడు
- జనగామ జిల్లా కేంద్రంలో ఘటన


సంపత్ కుమార్ (ఫైల్)

జనగామ: నెల రోజులుగా తన కుమారుడు ఆచూకీ కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన కుటుంబం.. పోలీస్ స్టేషన్‌లో కనిపించడం లేదని ఫిర్యాదు చేసిన మరుసటి రోజే ఉరికి వేలాడుతూ కనిపించాడు. తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చిన ఈ విషాదకర ఘటన బుధవారం జిల్లా కేంద్రం వెంకన్నకుంటలో వెలుగు చూసింది. ఎస్సై రాజేశ్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన అమర్ యాదగిరి, మంగమ్మ దంపతుల కుమారుడు సంపత్‌కుమార్(32) బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. గత నెల 10వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన సంపత్‌కుమార్ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు వెతకగా ఆచూకీ లభించలేదు. దీంతో ఈ నెల 12వ తేదీన మృతుడి తల్లి మంగమ్మ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. సంపత్ కుమార్ తన పాత ఇంటి (అందులో ఎవరూ ఉండరు)కి ఎప్పుడు వచ్చాడో తెలియదు కానీ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి బావ పాత ఇంటి ఆవరణలో పార్క్ చేసిన బైక్‌ను తీసుకెళ్లేందుకు రాగా, లోపలి నుంచి దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. దీంతో కుటుంబీకులు బోరున విలపించారు. కుటుంబీకులు, స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆర్థిక కారణాలతో తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేశ్ తెలిపారు. కాగా, సంపత్‌కుమార్ మృతితో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగారు.

విద్యార్థినులు ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలి


మాట్లాడుతున్న సుమన్

హసన్‌పర్తి : విద్యార్థినులు ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలని డాక్టర్ సుమన్ అన్నారు. అన్నాసాగరం శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇన్నోవేషన్ కౌన్సిల్‌లో భాగంగా బుధవారం 'ప్రాబ్లమ్ సాల్వింతగ్, ఐడియేషన్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాబ్లమ్ ఐడెంటిఫికేషన్ కోసం కావాల్సిన మార్గాలను తెలిపారు. కార్యక్రమంలో ఐఐసీ ప్రెసిడెంట్ ఎం.రంజిత్‌కుమార్, కో-ఆర్డినేటర్లు జి. ఝాన్సీరాణి, శ్వేత, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ మహేందర్, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ వాణిశ్రీ, ఏఓ వేణుగోపాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.